క్లుప్తంగా

ఘనంగా మొహర్రం


నిప్పుల గుండాన్ని తొక్కుతున్న ముస్లింలు

చినగంజాం: మొహర్రం పర్వదినాన్ని ముస్లింలు ఘనంగా నిర్వహించారు. గురువారం రాత్రి భక్తులు నిప్పుల గుండాన్ని నిర్వహించారు. పలువురు భక్తులు నిప్పుల గుండంలో పీర్లు చేతబట్టుకొని నడిచి తమ భక్తి చాటుకున్నారు. మండల కేంద్రం చినగంజాంలోని ఇస్లాంపేట, మసీదు పేటలో పీర్లను అలంకరించుకొని గ్రామంలో ఊరేగింపు నిర్వహించారు. అనంతరం శుక్రవారం వేకువ జామున తీసుకొని వచ్చి పీర్ల చావిడిలో అలంకరించారు. కార్యక్రమంలో ముస్లింలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

తెలుగు తమ్ముళ్ల దౌర్జన్యం


ధర్నా చేస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు

అద్దంకి రూరల్: బాపట్ల జిల్లా అద్దంకి నియోజకవర్గంలోకి నారా లోకేష్ పాదయాత్ర రాకముందే తెలుగు తమ్ముళ్లు దౌర్జన్యాలకు పాల్పడ్డారు. అద్దంకి పట్టణంలో శుక్రవారం రాత్రి భవాని సెంటర్‌లో నియోజకవర్గ వైఎస్సార్ సీపీ ఇన్‌చార్జి, శాప్‌నెట్ చైర్మన్ బాచిన కృష్ణచైతన్యకు సంబంధించిన భారీ ఫ్లెక్సీ ఏర్పాటు చేశారు. ఈనేపథ్యంలో స్థానిక టీడీపీ ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ కార్యకర్తలు, నాయకులు కలిసి కృష్ణచైతన్య ఫ్లెక్సీని తొలగించి దాని స్థానంలో లోకేష్ కటౌట్‌ను ఏర్పాటు చేశారు. విషయం తెలుసుకున్న వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు అక్కడకు చేరుకుని తిరిగి లోకేష్ ఫ్లెక్సీలు తీసేసి చైతన్య ఫ్లెక్సీలు తిరిగి ఏర్పాటు చేయాలని ధర్నాకు దిగారు. రెండు కిలోమీటర్ల మేర ట్రాఫిక్‌కు అంతరాయం కలిగింది.

మౌలిక వసతుల కల్పనే ధ్యేయం

బల్లికురవ: ముఖ్యమంత్రి జగనన్న గ్రామాల్లో మౌలిక సతుల కల్పన, అభివృద్ధే ధ్యేయంగా కోట్లాది రూపాయల నిధులు వెచ్చిస్తున్నారని రాష్ట్ర శాప్‌నెట్ చైర్మన్, అద్దంకి వైఎస్సార్ సీపీ ఇన్‌చార్జి అన్నారు. శుక్రవారం బల్లికురవలో రూ.50 లక్షలతో నిర్మించనున్న షాపింగ్ కాంప్లెక్స్‌కు భూమి పూజచేశారు. బల్లికురవ నాలుగు రోడ్ల కూడలిలో రహదారి విస్తరణలో భాగంగా ఆర్ అండ్‌బీ రోడ్డు మార్జిన్‌లోని దుకాణాలను తొలగించారన్నారు. జిల్లాపరిషత్ ఉన్న పాఠశాల స్థలంలో దుకాణాలు నిర్మించి అద్దెకు ఇస్తామన్నారు. షాపులు కోల్పోయిన వారికి చేయూతతోపాటు జిల్లా పరిషత్‌కు ఆదాయం సమకూర్చుతాయని చైతన్య వివరించారు. కార్యక్రమంలో జిల్లా రైతు అధ్యక్షుడు చింతల పేరయ్య, ఎంపీపీ బడుగు శ్రీలక్ష్మీ, ఉపాధ్యక్షుడు ఐవీ సుబ్బారెడ్డి, ఎంపీడీవో కృష్ణ, అధికారులు పాల్గొన్నారు.

చేతి పంపులు ప్రారంభం

మేదరమెట్ల: కొరిశపాడు మండలంలోని మేదరమెట్ల గ్రామం ఎస్టీ కాలనీలో నూతనంగా ఏర్పాటు చేసిన రెండు చేతి పంపులను శుక్రవారం సర్పంచ్ బొనిగల ఎలీశమ్మ ప్రారంభించారు. గ్రామంలో గ్రీన్ బాపట్ల కార్యక్రమంలో భాగంగా సర్పంచ్ మొక్కలు నాటారు. మార్కెట్ యార్డులో నిర్మిస్తున్న డిజిటల్ లైబ్రరీకి ముఖద్వారానికి పూజ చేశారు. కార్యక్రమంలో ఈవో శ్రీనివాసరావు, మాజీ సర్పంచ్ జజ్జర ఆనందరావు, సచివాలయాల ఉద్యోగులు, కాలనీ వాసులు పాల్గొన్నారు.

నేటి నుంచి యువగళం పాదయాత్ర

అద్దంకి రూరల్: టీడీపీ నాయకుడు నారాలోకేష్ యువగళం పాదయాత్ర శనివారం మధ్యాహ్నం 3 గంటలకు నియోజకవర్గంలోని మేదరమెట్లలోనికి ప్రవేశిస్తుందని ఆ పార్టీ వర్గాల నాయకులు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. అక్కడ టీడీపీ నేతలు స్వాగత కార్యక్రమం అనంతరం పాదయాత్ర నిర్వహిస్తారని చెప్పారు.

పాఠశాలకు ఎలక్ట్రానిక్ బెల్ బహూకరణ

చినగంజాం: పెదగంజాం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎస్ఎంసీ చైర్మన్ వల్లభుని ఉదయ్ భాస్కర్ సుమారు రూ.10 వేలు విలువ కలిగిన ఎలక్ట్రానిక్ బెల్‌ను శుక్రవారం పాఠశాలకు బహూకరించినట్లు హెచ్ఎం దేవదత్తం తెలిపారు. గతంలో ఉదయ్ భాస్కర్ విద్యార్థులకు భోజనం ప్లేట్లు, 10వ తరగతి స్టడీ మెటీరియల్, విద్యార్థులకు పరీక్షల సామగ్రి వంటివి స్వచ్ఛంద సంస్థ ద్వారా అందజేశారన్నారు. పాఠశాల అభివృద్ధికి సహకరించాలని హెచ్ఎం, ఉపాధ్యాయ సిబ్బంది అభినందించారు. కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయులు ఎం అనిల్ కుమార్, ఉపాధ్యాయులు డీ నారాయణరెడ్డి, బీ నాగేశ్వరరావు, ఏ వీరాచారి, పీ బ్రహ్మయ్య, కే నాగరాజు,ఎన్ శ్రీరమణ తదితరులు పాల్గొన్నారు.


పంగులూరు తహశీల్దార్ కార్యాలయం వద్ద మొక్క నాటుతున్న కృష్ణచైతన్య


మొక్క నాటి నీరు పోస్తున్న నియోజకవర్గ ఇన్‌చార్జి వెంకటేష్, పక్కన ఎమ్మెల్యే కరణం


గన్నవరంలో మొక్క నాటుతున్న నాయకులు, మహిళలు

మొక్కలతో పర్యావరణ పరిరక్షణ

- గ్రీన్ బాపట్ల లక్ష్యం
- మొక్కలు నాటిన ఎమ్మెల్యే కరణం, నియోజకవర్గ ఇన్‌చార్జి వెంకటేష్
- రాష్ట్ర శాప్‌నెట్ చైర్మన్ కృష్ణచైతన్య

అద్దంకి/మేదరమెట్ల/బల్లికురవ/జే.పంగులూరు: మొక్కలు నాటడం వలన పర్యావరణ పరిరక్షణకు పాటుపడినట్లేనని రాష్ట్ర శాప్‌నెట్ చైర్మన్, నియోజకవర్గ వైఎస్సార్ సీపీ పార్టీ ఇన్‌చార్జి బాచిన కృష్ణచైతన్య పేర్కొన్నారు. మహాత్మా జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం గ్రీన్ బాపట్ల కార్యక్రమంలో భాగంగా ఆయన అద్దంకి పట్టణంలోని వేలమూరిపాడు జగనన్న లే అవుట్ కాలనీ దగ్గర శుక్రవారం మొక్కలు నాటారు. ఈ సందర్భంగా చైతన్య మాట్లాడుతూ నాటిన మొక్కలు చెట్లుగా పెరిగి పెద్దవై పర్యావరణాన్ని కాపాడుతాయన్నారు. గ్లోబల్ వార్మింగ్ వంటి విపత్తులు రాకుండా ఉండాలంటే ప్రతి ఒక్కరూ ఒక మొక్కను నాటి పరిరక్షించాలని చెప్పారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ లక్కెనబోయిన ఎస్తేరమ్మ, మండల కన్వీనర్ జ్యోతి హనుమంతరావు, పట్టణ పార్టీ నాయకుడు కాకాని రాధాకృష్ణమూర్తి, భువనేశ్వరి, కౌన్సిలర్లు, సందిరెడ్డి రమేష్, నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

■ సంతమాగులూరు మండలంలోని వివిధ పాఠశాలల్లోనూ కార్యాలయాల్లోనూ మొక్కలు నాటే కార్యక్రమాన్ని కృష్ణచైతన్య పాల్గొని ప్రారంభించారు.

■ గ్రీన్ బాపట్ల కార్యక్రమంలో భాగంగా శాప్‌నెట్ చైర్మన్ కృష్ణచైతన్య మండల కేంద్రం కొరిశపాడులో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ర్యాలీ అనంతరం మండల కార్యాలయం వద్ద మొక్కలు నాటారు. కార్యక్రమంలో తహసీల్దార్ సుశీల, ఎంపీడీవో సురేష్ బాబు, ఎంపీపీ సాధినేని ప్రసన్నకుమారి పలు శాఖల అధికారులు, ఇతర సిబ్బంది, మండలంలోని వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

■ మొక్కల సంరక్షణ అందరి బాధ్యత అని కృష్ణచైతన్య అన్నారు. గ్రీన్ బాపట్ల కార్యక్రమంలో భాగంగా మండల తహశీల్దార్ కార్యాలయంలో, మండల విద్యావనరుల కేంద్రంలో శుక్రవారం మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంగులూరులో 8500 మొక్కలు నాటే విధంగా ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. నాటడంతో పాటు మొక్కలు బతికించే బాధ్యత కూడా తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీడీవో రామాంజినేయులు, ఎంఈవో నాగభూషన్, వీరాంజినేయులు, మండల అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు రాయిణి వెంకటసుబ్బారావు, జెడ్పీటీసీ సభ్యుడు రాయిణి ప్రమీళ, గ్రామ సర్పంచ్ జీ నాగేంద్రంరామారావు, ఎంపీటీసీ సభ్యుడు రాములు, ఏపీఎం జ్యోతి ప్రసాద్, హౌసింగ్ ఏఈ కిషోర్‌బాబు, సీసీలు సాల్మన్, దాసు, నాయకులు నాగేశ్వరావు, జగర్లమూడి సుబ్బారావు, అజిల్, ఖాశీం తదితరులు పాల్గొన్నారు.

మొక్కలు నాటు.. ప్రకృతిని కాపాడు

చీరాల: రాష్ట్ర ప్రభుత్వం పర్యావరణ పరిరక్షణలో భాగంగా జగనన్న పచ్చ తోరణం పేరుతో చెట్లు నాటే కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా చేపట్టామని ఎమ్మెల్యే కరణం బలరామకృష్ణమూర్తి తెలిపారు. శుక్రవారం జగన్నపచ్చ తోరణం, గ్రీన్ బాపట్లలో భాగంగా ఎమ్మెల్యే కరణం బలరామకృష్ణమూర్తి, నియోజకవర్గం ఇన్‌చార్జి కరణం వెంకటేష్ చెట్లు నాటారు. ఈ సందర్భంగా వెంకటేష్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా రెండు లక్షలు చెట్లు నాటాలనే లక్ష్యంతో కార్యక్రమం చేపట్టారని తెలిపారు. పర్యావరణాన్ని కాపాడుకోవడం కోసం ప్రతి ఒక్కరూ చెట్లు నాటాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో తహశీల్దార్ ప్రభాకర్‌రావు, ఎంపీడీవో నేతాజీ, నాయకులు పాల్గొన్నారు.

■ కేజీబీవీలో కృష్ణచైతన్య పాల్గొని మొక్కలు నాటారు. మండలంలోని 21 పంచాయితీలో, పాఠశాలలో 9 వేల మొక్కలను నాటడం లక్ష్యంగా పెట్టుకున్నట్లు ఎంపీడీవో సీహెచ్ కృష్ణ పాల్గొన్నారు. కార్యక్రమంలో బాపట్ల జిల్లా రైతు అధ్యక్షుడు చింతల పేరయ్య ఎంపీపీ బడుగు శ్రీలక్ష్మి, జేసీఎస్ మండల కన్వీనర్ నరేష్, అధికారులు ప్రజాప్రతినిధులు, పాల్గొన్నారు.

వేటపాలెం: ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి ప్రకృతిని పరిరక్షించుకొందామని పలువురు అధికారులు సూచించారు. మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో గ్రీన్ బాపట్ల కార్యక్రమంలో భాగంగా వివిధ ప్రాంతాల్లో మొక్కలు నాటారు. డ్వామా పీడీ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ప్రాంగణంలో మొక్కలు నాటారు. అక్కాయిపాలెం గ్రామ పంచాయతీ పరిధిలో ఎంపీడీఓ కే నేతాజీ, ఏఓ ఐ కాశీవిశ్వనాథ్ రోడ్ల పక్కన మొక్కలు నాటారు. తహశీల్దార్ అశోక్‌వర్ధన్ కార్యాలయం ప్రాంగణంలో మొక్కలు నాటారు. జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాల్లో ఉపాధ్యాయులు, విద్యార్థులు మొక్కలు నాటారు. కార్యక్రమంలో ఏపీవో సుధారాణి, ఎంఈవో సిబ్బంది పాల్గొన్నారు.

మొక్కలు నాటదాం.. వాటిని సంరక్షిద్దాం

కారంచేడు/చినగంజాం/యద్దనపూడి/మార్టూరు: గ్రీన్ బాపట్ల కార్యక్రమం ద్వారా మొక్కలు నాటడం వల్ల ఎంతో మేలు జరుగుతుందని వైస్ ఎంపీపీ యార్లగడ్డ సుబ్బారావు పేర్కొన్నారు. శుక్రవారం ఆయన మండల కేంద్రం కారంచేడు విద్యావనరుల కేంద్రం ఆవరణలో తహశీల్దారు ఎస్ వెంకటరత్నంతో కలసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొక్కల నాటడమే కాకుండా వాటిని పెద్దయ్యేంత వరకు వాటిని సంరక్షించుకోవాలన్నారు. లేకుంటే మొక్కలు నాటి ఉపయోగం లేదన్నారు. కార్యక్రమంలో ఎంఈఓ-2 ఎం వెంకటేశ్వర్లు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు. స్థానిక యూపీ పాఠశాలలో ఎస్సై శ్రీనివాసరావు, మండలంలోని స్వర్ణ గ్రామంలో సచివాలయ ప్రాంగణం, హైస్కూల్, పీహెచ్‌సీ ప్రాంతాలలో బాపట్ల సహకారశాఖాధికారి, మండల ప్రత్యేక అధికారి కేవీ రామారావు ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ మోటాని మధుసూదనరావు, ఎంపీడీఓ డీ విజయలక్ష్మి, ఎంఈఓ-1 ఎంవీ సత్యన్నారాయణ, పీహెచ్‌సీ వైద్యురాలు డాక్టర్ హస్మప్రియ, ఏపీఎం మధుసూదనరావు, ఏపీఓ ప్రదీప్, హిమబిందు, ఏఎన్ఎంలు, ఆశలు, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

■ ప్రపంచ ప్రకృతి పరిరక్షణా దినోత్సవం, గ్రీన్ బాపట్ల కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మార్టూరులో మొక్కలు నాటే కార్యక్రమాన్ని ప్రారంభించారు. స్థానిక కూరగాయల మార్కెట్ పక్కన గల నూతన గోడౌన్ ఆవరణలో అధికారులు, ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులు మొక్కలు నాటారు. కార్యక్రమంలో ఎంపీడీవో టీవీ కృష్ణకుమారి, ఎంపీపీ భూక్యా కాంతి బాయి, సర్పంచ్, ఉప సర్పంచ్‌లు భూక్యా సునీతా బాయి, కాకోలు రామారావు, గ్రామ పంచాయతీ, సచివాలయ కార్యదర్శులు తన్నీరు శ్రీనివాసరావు, మీరావలి, స్థానిక నాయకులు కాకోలు వెంకటేశ్వర్లు, గద్దం మస్తాన్‌వలి, ఏపీఎం రాజారత్నం తదితరులు పాల్గొన్నారు.

■ మొక్కలు నాటి వాటిని పోషించి పర్యావరణాన్ని కాపాడాలని ఇంకొల్లు జెడ్పీటీసీ భవనం శ్రీలక్ష్మి అన్నారు. గ్రీన్ బాపట్ల కార్యక్రమంలో భాగంగా ఆమె మొక్కల నాటే కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ బ్రహ్మయ్య, ఎంపీడీఓ ఆర్ ఎం రాజ్యలక్ష్మి, ప్రత్యేకాధికారి రమేష్‌బాబు, ఏపీఎం టీ మోహనరావు, ఏపీవో రేణుక, ఎంపీటీసీలు, వార్డు సభ్యులు, మాజీ జెడ్పీటీసీ భవనం శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు. ఇడుపులపాడులో ఎన్‌సీసీ నేషనల్ గ్రీన్ కోర్ విద్యార్థులతో కలిసి మొక్కలు నాటే కార్యక్రమాన్ని పాఠశాల హెచ్ఎం పిడవర్తి పేరిరెడ్డి ప్రారంభించారు.

■ చినగంజాం జెడ్పీటీసీ ఆసోది భాగ్యలక్ష్మి ఆధ్వర్యంలో మండలంలోని కొత్తపాలెం పంచాయతీ రామచంద్రనగర్ గ్రామంలోని ఎంపీపీ పాఠశాలలో నిర్వహించిన మొక్కలు నాటే కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో మండలసర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు ఆసోది బ్రహ్మానందరెడ్డి, కార్యదర్శి ఎం బాబురావు, ఉపాధ్యాయ సిబ్బంది హెచ్ఎం గుత్తి శారద, ఉపాధ్యాయులు వై రామాంజనేయులు, నాయబ్ రసూల్ పాల్గొన్నారు. కడవకుదురులో ఎంపీడీఓ కే స్వరూపరాణి, సర్పంచ్ జీ శివకుమారి, కార్యదర్శి ఎన్ సూర్యనారాయణ, జీవీ రామకృష్ణారెడ్డి, చినగంజాంలో ఎస్ఐ కే సురేష్, ఎంపీటీసీలు నల్లమోపు పద్మప్రియ, ఆమంచి వెంకట సుబ్బారావులు మొక్కటు నాటారు. కార్యక్రమంలో ఎస్ఐ కే సురేష్‌లతో పాటు ఆయా పాఠశాలల హెచ్ఎంలు డీ రత్నకుమారి, ఏపీఓ లక్ష్మీదేవి, జేఈ సురేష్, మాజీ వైస్ ఎంపీపీ జీవీ లక్ష్మీనారాయణ, ఎంవీ రామారావు, ఏ శ్రీరామకృష్ణ, పీడీ అంకమ్మ, ఎన్ సుబ్బారెడ్డి, కార్యదర్శి మస్తాన్, టీ తిరుపతిరావు, మేడికొండ బాబు, తిమోతి, రామలక్ష్మణ్, బలరామయ్య, అంకయ్య, కరిముల్లా, సైదా, సుభాని తదితరులు పాల్గొన్నారు.

■ పర్చూరు మండలంలో తహసీల్దార్ కే సంధ్యశ్రీ, ఎంపీడీఓ పీ ప్రద్యుమ్నకుమార్ ఆధ్వర్యంలో మొక్కలు నాటారు. ఏపీఎం లాజర్, ఏపీఓ బుల్లయ్య, ఈఓపీఆర్డీ గౌస్, సీడీపీవో విజయలక్ష్మి, ఉపాధి హామీ టీఏలు, సిబ్బంది, సచివాలయ సిబ్బంది, సీసీలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.


పెదగంజాంలో మొక్క నాటుతున్న ఉపాధ్యాయ సిబ్బంది


మార్టూరులో మొక్కలు నాటుతున్న అధికారులు, ప్రజా ప్రతినిధులు

■ ప్రకృతి పర్యావరణ దినోత్సవం సందర్భంగా ఇంకొల్లు తహసీల్దార్ కార్యాలయం ఆవరణలో తహసీల్దార్ పీ బ్రహ్మయ్య మొక్కలు నాటారు. కార్యక్రమంలో రీ సర్వే డీటీ లక్ష్మీకుమారి, ఏఎస్ఓ పుష్పలత, కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.

■ పెదగంజాం జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో గ్రీన్ బాపట్ల కార్యక్రమంలో భాగంగా హెచ్ఎం ఎం దేవదత్తం ఆధ్వర్యంలో మొక్కలు నాటారు. విద్యా కమిటీ చైర్మన్ వీ ఉదయభాస్కర్, పీడీ ఎం అనిల్ కుమార్, శ్రీ రమణ, ఏ సుబ్బరాజు, డీ ఆషాలత, జీ హవీలాదేవి, ఎం రవిచంద్ర, ఎం రాజశేఖర్, కే జేస్సీ ఉదయిని, డీ సుబ్బారావు, ఎల్ శివప్రసాద్, ఎస్‌కే సుభానిబాషా పాల్గొన్నారు.

■ యద్దనపూడి మండలం గన్నవరంలో జెడ్పీటీసీ చుండి లక్ష్మినారాయణమ్మ, ఎంపీడీవో కృష్ణకుమారి, ఎంపీటీసీ గొట్టిపాటి సతీష్, సర్పంచ్ పల్లెపోగు అన్నమ్మ, కార్యదర్శి ప్రభాకర్‌లు పాల్గొని మొక్కలు నాటారు.

■ రోటరీ క్లబ్ ఆఫ్ మార్టూరు ఆధ్వర్యంలో ఆస్పత్రి ఆవరణలో క్లబ్ సభ్యులు, వైద్యులు మొక్కలు నాటారు. కార్యక్రమంలో రోటరీ అధ్యక్షుడు తాళ్లూరి సాంబశివరావు, అసిస్టెంట్ గవర్నర్ ఇంటూరి ఆంజనేయులు, వైద్యులు అశోక్ రెడ్డి, భానుచందర్ నాయుడు, వెంకటప్పరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

■ వలపర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో హెచ్ఎం నిర్మల ఆధ్వర్యంలో పాఠశాల ఆవరణలో ఉపాధ్యాయులు విద్యార్థులు మొక్కలు నాటారు.


మొక్కలు నాటుతున్న డ్వామా పీడీ శంకర్‌నాయక్


స్వర్ణలో మొక్కలు నాటుతున్న ప్రజాప్రతినిధులు, అధికారులు


ఇంకొల్లులో మొక్క నాటుతున్న జెడ్పీటీసీ శ్రీలక్ష్మి


రామచంద్రనగర్‌లో మొక్కలు నాటుతున్న జెడ్పీటీసీ భాగ్యలక్ష్మి


ఇంకొల్లు తహశీల్దార్ కార్యాలయం వద్ద మొక్క నాటుతున్న తహశీల్దార్ బ్రహ్మయ్య

వైఎస్సార్ సీపీలో చేరిన టీడీపీ నాయకులు

- త్వరలో టీడీపీ ఖాళీ
- శాప్‌నెట్ చైర్మన్ కృష్ణచైతన్య

సంతమాగులూరు (అద్దంకి): నియోజకవర్గంలో రోజు రోజుకు టీడీపీ పరిస్థితి క్షీణిస్తోంది. జగనన్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై టీడీపీ నాయకులు, కార్యకర్తలు వైఎస్సార్ సీపీలో చేరుతున్నారు. ఇప్పటికే ఎందరో టీడీపీని వీడి వైఎస్సార్ సీపీలో చేరగా, తాజాగా శుక్రవారం మండలంలోని వెల్లలచెరువు గ్రామానికి చెందిన యానాల వెంకట్రావు సమక్షంలో గన్నిడి హనుమంతరావు, చిన్న వెంకటప్పయ్య, గన్నిడి రామకృష్ణ, చిన్న అప్పయ్య, చింతలపూడి శీలమ్మ, చింతలపూడి పద్మ, మూరబోయిన వెంకాయమ్మ, చల్లా రమాదేవితో పాటు 20 కుటుంబాలు టీడీపీని వీడి వైఎస్సార్‌సీపీలోకి చేరాయి. వారికి రాష్ట్ర శాప్‌నెట్ చైర్మన్, వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి బాచిన కృష్ణ చైతన్య కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. నారా లోకేశ్ పాదయాత్ర నియోజకవర్గంలోకి అడుగు పెడుతున్న తరుణంలోనే టీడీపీని కొన్ని కుటుంబాలు వీడటం ఏమిటనే గుసగుసలు వినపడుతున్నాయి. ఈ సందర్భంగా చైతన్య మాట్లాడుతూ అద్దంకి నియోజకవర్గంలో టీడీపీని వీడి గత మూడు సంవత్సరాల నుంచి ఎన్నో కుటుంబాలు వైఎస్సార్‌సీపీలో చేరాయన్నారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు ప్రజలను ఆకర్షిస్తున్నందున, ఇక టీడీపీ మునిగిపోయే పడవగా భావించి వారందరూ పార్టీలో చేరుతున్నారన్నారు. ఇక నుంచి ఇలాంటి చేరికలు మరిన్ని ఉంటాయని చెప్పారు. కార్యక్రమంలో మండల స్థాయి నాయకులు, కార్యకర్తలు, వివిధ హోదాల్లో ఉన్న పార్టీ నాయకులు పాల్గొన్నారు.


కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న శాప్‌నెట్ చైర్మన్ కృష్ణచైతన్య

ప్రజల గుండెల్లో సీఎం జగన్


- శాప్‌నెట్ చైర్మన్ కృష్ణచైతన్య


లబ్ధిదారుడితో మాట్లాడుతున్న శాప్‌నెట్ చైర్మన్ కృష్ణచైతన్య

సంతమాగులూరు (అద్దంకి): ప్రజల గుండెల్లో సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ఉన్నాడని రాష్ట్ర శాప్‌నెట్ చైర్మన్, అద్దంకి నియోజకవర్గ వైఎస్సార్ సీపీ ఇన్‌చార్జి బాచిన కృష్ణచైతన్య అన్నారు. గడప గడపకు మన ప్రభుత్వ కార్యక్రమంలో భాగంగా ఆయన శుక్రవారం మండలంలోని వెల్లలచెరువు గ్రామంలో గడప గడపకు మన ప్రభుత్వ కార్యక్రమాన్ని నిర్వహించారు. దీనిలో భాగంగా ప్రతి గడపకు వెళ్లి వారికి ప్రభుత్వం నుంచి అందిన సంక్షేమ పథకాల లబ్ధి కార్డును అందజేశారు. ఈ సందర్భంగా చైతన్య మాట్లాడుతూ విపక్షనేతగా పాదయాత్ర చేపట్టి జనం మధ్యలోకి వెళ్లి వారి సమస్యలను వినడానికి అధిక ప్రాధాన్యం ఇచ్చారన్నారు. కార్యక్రమంలో మండల స్థాయి నాయకులు, జెడ్పీటీసీ, ఎంపీటీసీలు, ఎంపీపీ, నాయకులు, కార్యకర్తలు, వలంటీర్లు, సచివాలయ ఉద్యోగులు, పాల్గొన్నారు.

టీవీ పేలి ఇంట్లో సామగ్రి దగ్ధం

మేదరమెట్ల: టీవీలో నుంచి మంటలు రావడంతో ఇంట్లోని గృహోపకరణాలకు దగ్ధమయ్యాయి. ఈఘటన కొరిశపాడు మండలంలోని మేదరమెట్ల గాంధీనగర్‌లో చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల మేరకు.. గాంధీనగర్‌కు చెందిన బాబురావు ఇంట్లో శుక్రవారం ఉదయం టీవీ చూస్తున్నారు. ఈక్రమంలో ఒక్కసారిగా పేలిపోయింది. దీంతో మంటలు రావడంతో పక్కనే ఉన్న గ్యాస్ పొయ్యికి మంటలు అంటుకుని బట్టలు ఇతర సామగ్రికి దగ్ధమయ్యాయి. ఇంట్లోని మహిళలు ఒక్కసారిగా మంటలు వ్యాపించడంతో ఏమి జరుగుతుందో అనే భయాందోళనలో ఇంటి బయటకు పరుగులు తీశారు. స్థానికులు అద్దంకి అగ్నిమాపక కేంద్రానికి సమాచారం ఇవ్వడంతో అక్కడకు చేరుకున్న సిబ్బంది మంటలను ఆర్పివేశారు. ఈప్రమాదంలో సుమారు రూ.50వేల వరకు ఆస్తి నష్టం వాటిల్లినట్లు బాధితుడు తెలిపాడు.


మంటలార్పుతున్న అద్దంకి అగ్నిమాపక సిబ్బంది

1న సీతారాములస్వామి శోభాయాత్ర

చీరాల అర్బన్: చీరాల పట్టణంలో ఆగస్టు 1వ తేదీన మంగళవారం భద్రాచలంలోని సీతారామచంద్రుల, లక్ష్మణ స్వామి వార్ల శోభాయాత్రను త్రివిక్రమ్ మెమోరియల్ ట్రస్టు, వికాస తరంగిణి చీరాల శాఖ, సమస్త భక్త బృందాలచే అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. శుక్రవారం స్థానిక స్వర్ణరోడ్డులోని ఎస్ఆర్‌డీఆర్, ఎస్‌వీపీ ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో నిర్వహించిన మీడియా సమావేశంలో వారు వివరాలను వెల్లడించారు. మంగళవారం సాయంత్రం 5గంటలకు భద్రాచల శ్రీసీతారామస్వామి, లక్ష్మణస్వామి వార్ల శోభాయాత్ర జరుగుతుందని, అలానే బుధవారం ఉదయం స్వర్ణరోడ్డు రామమందిర వీధిలో జానకిరామ ఎస్టేట్స్‌లో స్వామివారి ఎదురుకోల, తిరు కళ్యాణ మహోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. స్వర్ణ రోడ్డులోని కళ్యాణ మండపం నుండి కూరగాయల మార్కెట్, కొట్లబజారు మీదగా శోభాయాత్ర సాగుతుందన్నారు. కార్యక్రమానికి భద్రాచల దేవస్థానం ప్రధాన అర్చకుడు కేఈ స్థలశాయి, కార్యనిర్వహణాధికారులు హాజరవుతారన్నారు. సమావేశంలో శీరాం వెంకట రామారావు, శీరాం రాఘవయ్య, గుర్రం రాఘవరావు, గెల్లి ప్రతాప్, సుకుమార్, సత్యనారాయణ పాల్గొన్నారు.


శోభాయాత్ర పోస్టర్లు ఆవిష్కరిస్తున్న నిర్వాహకులు

160 మంది రోగులకు వైద్య పరీక్షలు

చీరాల రూరల్: వర్షా కాలంలో ప్రతి ఒక్కరూ తగిన జాగ్రత్తలు తీసుకుని వ్యాధుల బారినుంచి రక్షణ పొందాలని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ (ఐఎంఏ) చీరాల బ్రాంచ్ వైద్యులు పేర్కొన్నారు. ఐఎంఏ ఆధ్వర్యంలో శుక్రవారం మండల పరిధిలోని తోటవారి పాలెంలో ఉచిత మెడికల్ క్యాంప్ నిర్వహించారు. శిబిరంలో 160 మంది రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేశారు. కార్యక్రమంలో డాక్టర్ పి. శ్రీదేవి, డాక్టర్ శ్రావణి, డాక్టర్ అపర్ణ, డాక్టర్ ఐ. బాబురావు, డాక్టర్ భవాని ప్రసాద్, డాక్టర్ పి. శ్రీకాంత్, డాక్టర్ జి. రాజేష్, డాక్టర్ కృష్ణ చైతన్య, మాజీ ఎంపీపీ నాదెండ్ల కోటేశ్వరరావు, జి. శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.


ఉచిత వైద్య శిబిరంలో పాల్గొన్న ఐఎంఏ వైద్యులు

విద్యుదాఘాతంతో సామగ్రి దగ్ధం

అద్దంకి రూరల్: విద్యుదాఘాతంతో ఇంట్లో గృహోపకరణలు దగ్ధం అయ్యాయి. ఈఘటన శుక్రవారం రాత్రి మండలంలోని చక్రాయపాలెంలో చోటుచేసుకుంది. అందిన సమాచారం మేరకు మండలంలోని చక్రాయపాలెం గ్రామంలో బొంతు చిన లక్ష్మీనారాయణ, రోశమ్మ వ్యవసాయ కూలీ పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. ఈ నేపథ్యంలో శుక్రవారం రాత్రి కుటుంబ సభ్యులంతా బయట కూర్చుని ఉండగా ఇంట్లో నుంచి మంటలు చెలరేగాయి. స్థానికుల సహాయంతో మంటలార్పివేయటానికి ప్రయత్నం చేస్తుండగా సమాచారం అందుకున్న ఫైర్ ఇంజన్ వచ్చి మంటలను అదుపులోకి తెచ్చారు. ఫ్యాన్లు, టీవి, కూలర్,మంచాలు, బీరువాలోని బట్టలు, కొంత నగదు పూర్తిగా కాలిపోయాయి. సుమారు రూ.2 లక్షల వరకు నష్టం జరిగి ఉంటుందని, అగ్ని కాలిపోయి కట్టుబట్టలతో ఉన్నామని బాధితులు వాపోయారు.